# ఉ రు ము క థ

[బృహదారణ్యకోపనిషత్తు సప్తమాధ్యాయము ద్వితీయబ్రాహ్మణము]

పారనంది సర్వేశ్వర శాస్త్రి గారు

దేవతలు మనుష్యులు రాక్షసులు అని మూడువిధములుగ బ్రహ్మదేవుని సంతానము లుండెను. ఈ త్రివిధ సంతానములుగూడ తండ్రి యగు బ్రహ్మయొద్ద శిష్యులై యుండిరి. ఇట్లు కొంతకాలము గడచినపిదప "శిష్యుల మగు మమ్ము శాసించి యేమైనఁ జెప్పవలయు" నని ముందుగ దేవతలు పలికిరి. పిదప మంచిది యని దేవతలకొరకు "ద" అను నీయక్కరమును మాత్రము బ్రహ్మ యుపదేశించి " దేవతలారా! నే జెప్పినది మీరు దెలిసికొంటిరా? " అని ప్రశ్నించెను. అటుపైని దేవతలు"మేము తెలిసికొంటిమి " స్వభావముచే మాకు దమగుణము లేదుగాన " మీరు దమ గుణము కలవారు కండు" అని మీరు మా కుపదేశించినటుల దెలిసికొంటిమి అని బదులు చెప్పిరి. ఔను. అదియే నేను మీకొరకు జెప్పినాడ నని బ్రహ్మ యంగీకరించెను.

పిదప మనుష్యులు గూడ " శిష్యుల మగు మమ్ము శాసించి యేమైనఁ జెప్పవలయు" నని బ్రహ్మతో పల్కిరి. వారికి గూడ ఆచతురాననుండు " ద " అను నీ యక్షరమునే యుపదేశించి " మనుష్యులారా! నే జెప్పినదానిని మీరు దెలిసికొంటిరా? "అని ప్రశ్నించెను " మీరు స్వభావముచే దాతృత్వము లేనివారలు గాన నిటపై మీరు దాతృత్వము కలవారు కండు" అని మీరు మాకొరకు చెప్పియున్నారని తెలిసికొంటిమని మనుష్యులు జవాబు జెప్పిరి. ఔను అదియే మీకొరకు నేను చెప్పినాడ నని బ్రహ్మ యంగీకరించెను.

పిదప రాక్షసులు గూడ " శిష్యుల మగు మమ్ము శాసించి యేమైనఁ జెప్పవలయు" నని బ్రహ్మను గూర్చి పలికిరి (తండ్రికి బిడ్డలయందు పక్షపాత ముండునా?) వారికిఁ గూడ బ్రహ్మ " ద" అను నీయక్షరమునే యుపదేశించి " ఓయసురులారా! నే జెప్పినదానిని మీరు తెలిసికొంటిరా ?" అని ప్రశ్నించెను. " మీరు స్వభావముచే నెవ్వరియందును దయ లేనివారలు గాన నిటుపై మీరు దయకలవారై యుండుడు" అని మీరు మా కుపదేశించినటుల తెలిసికొంటి మని యారాక్షసులు ప్రత్యుత్తర మిచ్చిరి. ఔను అదియే నేను మీ కొరకు చెప్పినాడ నని బ్రహ్మయు నంగీకరించెను. పైని చెప్పిన మూడు ద కా ర ము ల కు ను ఆమువ్వురు దమము, దానము, దయ, అను మూడు అర్థములను చేసికొనిరి. ఆమూడు సుగుణములను మరువకూడదని యిప్పటికిని దివ్యమగు వాక్కు " ద ద ద" అని ఉరుము రూపముగ పలుకుచున్నది గాన నీగుణత్రయము నందరు నభ్యసింపవలయును.


# తా మ ర తై ల ము

తామర, తీట, గజ్జికి మంచిమందు. డబ్బి 1-కి 6 అణాలు మాత్రమే.

6 తంబుశెట్టివీధి, మద్రాసు. అమృతాంజనం డిపో, 109, ఫేరిరోడ్డు, బొంబయి.